**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 22.03.2026** **సమయం : 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిసేపటి క్రితం విడుదల చేసారు. మొదటి విడతలో 3 వేల 590 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో రేపు జమ కానున్నాయి.
2. సిద్దిపేట జిల్లా, నర్మెట్టలో ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రారంభించి రైతులకు అంకితం ఇచ్చారు.
3. ప్రభుత్వం విద్యావ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
4. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రేపు కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల 7వ విడత వేలం పాటను ఢిల్లీలో ప్రారంభించనున్నారు.

………………………………………………………………………………

**రైతు భరోసా**

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతుభరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొద్దిసేపటిక్రితం విడుదల చేశారు. ఈ పథకం కింద ఒక కోటి 50లక్షల ఎకరాలకు సాయం అందించేందుకు 9 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం సమకూర్చింది. ఈరోజు సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించిన సభలో తొలి విడతగా ఎకరం లోపు భూములు ఉన్న రైతులకు 3వేల 590 కోట్ల రూపాయలు విడుదల చేశారు. రేపు రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ అవుతాయి.

**బైట్ రేవంత్ రెడ్డి .........**

ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో 2వేల 650 కోట్ల రూపాయలు, మూడో విడతలో 2వేల 760 కోట్ల రూపాయలు విడుదల చేస్తారు. తెలంగాణలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు.

...........జీఎస్

**నర్మెట్ట**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో జరుగుతున్న రైతు ఉత్సవాల్లో భాగంగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 62 ఎకరాలకుపైగా విస్తీర్ణంలో 300 కోట్ల రూపాయలతో ఈ ఫ్యాక్టరీని నిర్మించారు. అనంతరం 80 కోట్ల రూపాయలతో నర్మెట్టలో పామాయిల్ రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం ప్రతినెలా 5వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు లక్షా 40వేల కోట్ల రూపాయలు అన్నదాతలకోసం కేటాయించామన్నారు.

**బైట్ - రేవంత్ రెడ్డి**

ఈ బహిరంగ సభలో పలువురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు.

**....జీఎస్**

**భట్టి విక్రమార్క**

రాష్ట్రంలో ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఈ రోజు మధిర నియోజకవర్గం లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.  ఈ సందర్భంగా

మాట్లాడుతూ నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని, అనుకున్న సమయంలోగా నిర్మాణాలను పూర్తి చేయాలని చెప్పారు.

......PTC, khammam

**కిషన్ రెడ్డి**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రేపు కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల 7వ విడత వేలంపాటను ప్రారంభించనున్నారు. ఈ 7వ విడతలో, మైనింగ్ లీజు, కాంపోజిట్ లైసెన్స్ కింద పలు రాష్ట్రాల్లోని 19 బ్లాకులను వేలం వేస్తారు. ఈ బ్లాకులలో స్వచ్ఛ ఇంధనం, అధునాతన సాంకేతికతలు, ఎరువులు, వ్యూహాత్మక పరిశ్రమల వంటి రంగాలకు అవసరమైన విభిన్న రకాల ఖనిజాలు ఉన్నాయి. ఈ వేలంపాటను పారదర్శకమైన రెండు-దశల ఆరోహణ ఫార్వర్డ్ వేలం ప్రక్రియ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని, ఇందులో సరఫరా చేయబడిన ఖనిజ విలువలో అత్యధిక శాతాన్ని కోట్ చేసిన వారి ఆధారంగా విజేతను ఎంపిక చేస్తామని గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటివరకు మంత్రిత్వ శాఖ ఆరు విడతల వేలంపాటలను ప్రారంభించిందని, ఇప్పటికే 46 కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకులను వేలం వేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

......ఎన్‌టీవి

**బిజెపి చర్చా**

మూసీ నది పునరుజ్జీవనం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రణాళికల్లో  శాస్త్రీయ దృష్టికోణం కనిపించడం లేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు & కేంద్ర జలవనరుల శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరామ్ తెలిపారు. జీవం లేని నదిపై కేవలం అలంకరణ చేయడం వల్ల ప్రయోజనం ఉండదని, ముందుగా నది ఆరోగ్యాన్ని పునరుద్ధరించడం అత్యవసరమని స్పష్టం చేశారు. మూసీ నది పునరుజ్జీవనం వాస్తవాలు అనే అంశం పై బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... నీరు-భూమి కలిసే ప్రాంతమైన రైపేరియన్ జోన్ నది ఆరోగ్యానికి అత్యంత కీలకమని, అక్కడ ఫిల్ట్రేషన్,

జీవవైవిధ్యం, హ్యాబిటాట్ సపోర్ట్ జరుగుతుందని చెప్పారు. ఈ సహజ వ్యవస్థలను విస్మరించి కాంక్రీట్ నిర్మాణాలపై మాత్రమే దృష్టి పెట్టడం నది జీవ వ్యవస్థకు హానికరమని ఆయన హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. మూసీ శుద్ధికి బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ.. పేదల ఇళ్లు కూల్చి ప్రాజెక్టులు నిర్మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ముందుగా రీహాబిలిటేషన్ చేయాలని, "ముందు కూల్చి తర్వాత ఇస్తాం" అనే విధానం అన్యాయమని ఆయన విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పే ప్రభుత్వం, పెన్షన్లకు డబ్బు లేదంటున్నదని ఆయన ఆరోపించారు.

.......డెస్క్

**సీతక్క**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా లో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జల మహోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం గ్రామంలోని డ్రైనేజీలు,రోడ్ల శుభ్రత కార్యక్రమంలో పాల్గొని, గ్రామపంచాయితీ కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.....

**సీతక్క బైట్.......**

.......పిటిసి ములుగు జిల్లా

**మందమర్రి- మినీ ట్యాంక్ బండ్**

పట్టణాల సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ కార్మిక , గనుల శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు..మంచిర్యాల జిల్లా మందమర్రి లో 2 కోట్ల 31 లక్షలతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు ఈ రోజు మంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధితో స్థానిక ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో సేదతీరే సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

పీటీసీ మంచిర్యాల జిల్లా.....

**శ్రీనివాస్ గౌడ్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ విమర్శలు చేశారు. ఈ రోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... బడ్జెట్‌లో బీసీ వృత్తి కులాలను పూర్తిగా విస్మరించారని .. ఏడాదికి 20 వేల కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి, కేవలం 5 వేల కోట్లతో సరిపెట్టారని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భవనాలు, ముదిరాజ్‌ల రిజర్వేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు.

.. Nagendrababu HYD -PTC

**జన ఔషధి కేంద్రం**

ప్రజలు జన ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరకే మందులు కొనుగోలు చేసి వ్యాధులను నయం చేసుకోవచ్చు అని జన ఔషధి కేంద్రాల, రాష్ట్ర జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ లో జన ఔషధి కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన ఆకాశవాణి తో మాట్లాడుతూ.....

**విజయ భాస్కర్ రెడ్డి........... బైట్**

**( జనరల్ మేనేజర్, జన ఔషధి కేంద్రాలు, తెలంగాణ)**

..పిటిసి, కరీంనగర్

వాతావరణం

ఈ రోజు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రానున్న రెండు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, తదుపరి నాలుగు రోజులలో రెండు నుంచి నాలుగు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది

.........పీఎన్

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

యాదాద్రి భువనగిరి జిల్లా  కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈ రోజు పంపిణీ చేశారు. ఎనిమిది మండలాలకు చెందిన మొత్తం 326 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు.

........పీ టీ సీ యాదాద్రి భువనగిరి

**ధాన్యం సేకరణ**

యాసంగి సీజన్ ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్టు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.  జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని, దాదాపు 2 లక్షల 70వేల  నుంచి 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 240 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

.......పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**ప్రకృతి ఆధారిత గ్రామీణ ఉత్పత్తుల  సంత**

ప్రకృతి ఆధారిత గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహించడం కోసం గ్రామ భారతి వరంగల్ ఆధ్వర్యంలో 14వ సంతను  నిర్వహిస్తున్నారు.  హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ సంతలో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యానికి దోహదం చేసే ప్రాకృతిక ఉత్పత్తులను విక్రయిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

......వరంగల్ జిల్లా పిటిసి

డిసిసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కాంగ్రెస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఈ రోజు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కొత్త సభ్యులు మాట్లాడుతూ..... పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల అండగా నిలుస్తామని తెలిపారు.

.....పీ టీ సీ యాదాద్రి భువనగిరి

**శనగ కొనుగోలు కేంద్రాలు**

రైతుల శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని  ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఈ రోజు  పలు గ్రామాల్లో శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. శనగకు క్వింటాలుకు 5వేల 875 రూపాయల మద్దతు ధర ఉన్నదని, పంటలో తేమ శాతం 14 శాతానికి మించకూడదని ఆయన అన్నారు.

.......పిటిసి నిర్మల్ జిల్లా

**ఆసిఫాబాద్ - శనగల కొనుగోలు కేంద్రం**

ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ లో శనగల కొనుగోలు కేంద్రాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దహెగాం మండలం కర్జి, గిరివెల్లి ప్రాంతాల్లో దాదాపు వెయ్యి క్వింటాళ్ల శనగల ఉత్పత్తి జరిగిందని రైతుల

ద్వారా తెలుసుకొని తాను మార్క్ ఫెడ్ అధికారులతో మాట్లాడి శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించానని అన్నారు.

....ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

**లేబర్ ఫోర్స్ సర్వే**

రాజన్న సిరిసిల్ల జిల్లా స్తంభంపల్లి, గుండన్నపల్లె గ్రామాల్లో పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కొనసాగుతోంది.

.....పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా